క్లుప్తంగా

రేపు జాబ్ మేళా

పులివెందుల రూరల్: పులివెందుల పట్టణం రింగ్ రోడ్డు సమీపంలో ఉన్న న్యాక్ భవనంలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు న్యాక్ అకాడమీ డైరెక్టర్ రాకేష్ తెలిపారు. మంగళవారం న్యాక్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించే జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ట్రిపుల్ ఐటీలో యోగా శిక్షణ


యోగా చేస్తున్న విద్యార్థులు

వేంపల్లె : ఇడుపులపాయ ఆర్కే వ్యాలీ ట్రిపుల్ ఐటీలో 'యోగాంధ్ర' కార్యక్రమంలో ఐదు రోజులపాటు నిర్వహించిన యోగా శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని డైరెక్టర్ ఏవీఎస్ కుమారస్వామి గుప్తా పేర్కొన్నారు. ఆదివారం యోగ శిక్షణ పూర్తిచేసిన 1,891 మంది విద్యార్థులకు ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా శిక్షణ విద్యార్థుల శారీరక, మానసిక అభివృద్ధికి ఎంతో తోడ్పడుతుందని తెలిపారు. యోగా దినోత్సవాన్ని ఒక వేడుకగా కాకుండా సామాజిక ఉద్యమంగా చేపట్టాలని పేర్కొన్నారు. ఉన్నత విద్యాశాఖ ద్వారా యోగాంధ్ర పోర్టల్‌లో దాదాపు 4,743 మంది విద్యార్థులు నమోదు అయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి రవికుమార్, డీన్ రమేష్ కైలాస్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

గంగమ్మకు ప్రత్యేక పూజలు


పూజలందుకుంటున్న గంగమ్మ తల్లి

చింతకొమ్మదిన్నె : చింతకొమ్మదిన్నె మండలంలోని కొత్తపేట గంగమ్మ తల్లి దర్శనానికి ఆదివారం వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆదివారం ఆలయంలో అమ్మవారికి పట్టు వస్త్రాలు, నగలు, గంధం, పసుపు, వేపాకు నిమ్మకాయలు, పూలమాలలతో విశేష అలంకరణ చేశారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసి తమ మొక్కుబడులను ముడుపులను అమ్మవారికి చెల్లించుకున్నారు. మహిళా భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి జంతుబలులిచ్చారు. అనంతరం బంధుమిత్రులతో కలిసి విందు భోజన కార్యక్రమాలలో పాల్గొన్నారు. అలాగే వీరభద్రస్వామి, శివాలయం, ఆంజనేయస్వామి ఆలయాల్లో భక్తులు పూజలు నిర్వహించారు.

వాహనాల తనిఖీ


వాహనాలను తనిఖీ చేస్తున్న సీఐ రమణ

లింగాల : లింగాల మండలం ఇప్పట్ల గ్రామ సమీపంలో ఆదివారం రూరల్ సీఐ ఎస్వీ రమణ వాహనాల తనిఖీ చేపట్టారు. పులివెందుల నుంచి లింగాల వైపు వస్తున్న ప్రతి వాహనాన్ని తనిఖీ చేశారు. అదే విధంగా మండలం నుంచి పులివెందులకు వస్తున్న వాహనాలను కూడా తనిఖీ చేశారు. అక్రమ మద్యం, అనుమతిలేని రవాణా, వాహనాల పరిమిట్లు, లైసెన్సులు తదితర వాటిని పరిశీలించారు. లింగాల పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అన్నదానం


అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పులివెందుల రూరల్: పులివెందుల పండల పరిధిలోని నల్లపురెడ్డిపల్లె గ్రామానికి చెందిన కొమ్మా శివప్రసాద్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పట్టణంలోని దిన బంధువు ఆశ్రమంలో ఆయన కుమారుడు కొమ్మా ఉమేష్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ నాయకులు కొమ్మా రామ మల్లేశ్వర్‌రెడ్డి, అజ్జుగుంట భాస్కర్‌రెడ్డి, డిస్ వెంకట్ రెడ్డి ఓబులేసు కార్యక్రమంలో పాల్గొని అన్నదానం చేశారు. ముందుగా గ్రామంలో కొమ్మా శివప్రసాద్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

వేంపల్లె : స్థానిక శ్రీ చైతన్య హైస్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చినట్లు మానవత సేవా సంస్థ చైర్మన్ చక్రపాణిరెడ్డి తెలిపారు. ఆదివారం తిరుపతికు చెందిన అరవింద్ కంటి ఆసుపత్రి సహకారంతో మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో వేంపల్లెలోని శ్రీ చైతన్య హైస్కూల్ ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అరవింద్‌కంటి ఆసుపత్రికి చెందిన వైద్యులు శ్రేయ, లక్ష్మి రోగులకు కంటి పరీక్షలు చేశారు. కార్యక్రమంలో మానవతా సేవా సంస్థ కో చైర్మన్ కావలి కృష్ణతేజా, రీజినల్ చైర్మన్ చల్లా బాలాజీ, మానవతా అధ్యక్షులు పోతిరెడ్డి శ్రావణ్ కుమార్, ఉపాధ్యక్షులు యోగేశ్వర బాబు, శ్రీకళ పాల్గొన్నారు.

పేదల కాలనీలో దొంగలు

- రాత్రి వేళల్లో సిమెంట్, కడ్డీలు మాయం
- పెట్రేగిపోతున్న దుండగులు
- లబోదిబోమంటున్న లబ్ధిదారులు


మోటర్ ఎత్తుకుపోవడంతో ఖాళీగా ఉన్న దిమ్మె

జమ్మలమడుగు: పొన్నతోట పంచాయతీ పరిధిలోని జగనన్న కాలనీలో దొంగలు పడ్డారు. సిమెంటు, ఇసుక, తదితర సామగ్రి రాత్రివేళల్లో చోరీకి గురవుతున్నాయి. దీంతో లబ్ధిదారులు ఆర్థికంగా నష్టపోతున్నారు. అయినా పట్టించుకునే నాథుడే కరువయ్యారన్న విమర్శలు ఉన్నాయి. పొన్నతోట సమీపంలో జగనన్న కాలనీ ఏర్పాటు చేశారు. పలువురు లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకుంటున్నారు. అయితే సామగ్రి చోరీకి గురవుతుండడంతో వారు ఆందోళన చెందుతున్నారు. అలాగే మోటర్లు, వాటర్ ట్యాంకర్లను కూడా దొంగలు వదలడం లేదు. రాత్రికి రాత్రే వేలాది రూపాయలు విలువ చేసే సామగ్రి మాయమవుతుండడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. ఈ ధరలకు సామగ్రిని మళ్లీ కొనుగోలు చేసి.. ఇళ్లు కట్టుకునే పరిస్థితుల్లో లేమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలే ఆర్థిక ఇబ్బందులతో అప్పులు చేసి ఇల్లు కట్టుకుంటున్నామని, దొంగల బెడదతో మరింత నష్టపోతున్నామని వారు వాపోతున్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా..

జగనన్న కాలనీ మందుబాబులకు అడ్డాగా మారిందన్న విమర్శలున్నాయి. నిర్మాణంలో ఉన్న ఇళ్లను అసాంఘిక కార్యకలాపాలకు కొందరు అడ్డా మార్చుకున్నారు. పగటిపూల జూదరులు, సాయంత్ర వేళల్లో మందుబాబులు, చీకటి పడితే మరికొందరు దుండగులు అసాంఘిక కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. కొండ ప్రాంతం కావడంతో రాత్రివేళల్లో మందుబాబుల తాకిడి ఎక్కువగా ఉన్నట్లు విమర్శలున్నాయి. మద్యం తాగాక ఖాళీ మద్యం సీసాలను రోడ్ల మీద పడేస్తున్నారు. కొందరు ఆకతాయులు వాటిని పగలగొడుతున్నారు. సాయంత్ర సమయంలో కొందరు గుంపుగా వచ్చి చీకటిగా ఉన్న స్థలంలో కూర్చుని అక్కడ మద్యం తాగుతూ గంటల కొద్దీ అక్కడే ఉంటున్నారు. దీంతో బయటకు రావాలంటే చాలా ఇబ్బందిగా ఉందని కాలనీ మహిళలు చెబుతున్నారు. మరోవైపు ఖాళీగా ఉన్న గృహాలను కొందరు వ్యభిచార కేంద్రాలుగా మార్చుకుంటున్నారు. పోలీసులు నిఘా పెడితే సమస్యలకు అడ్డుకట్ట పడే అవకాశం ఉంది.

దొంగల బెడద లేకుండా చూడాలి



కాలనీ ఇంటి నిర్మాణం చేపట్టాము. నీళ్ల కోసం ఏర్పాటు చేసుకున్న మోటర్‌ను దొంగలు ఎత్తుకెళ్లారు. రాత్రి వేళల్లో భద్రత కూడా లేకుండా పోయింది. అధికారులకు ఫిర్యాదు చేసినా.. పట్టించుకోవడంలేదు. కాలనీపై పోలీసులు నిఘా పెట్టి దొంగల బెడద లేకుండా చూడాలి.

– లతీఫ్ బాషా, జమ్మలమడుగు

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు


జమ్మలమడుగు రూరల్: ప్రజలకు సూచనలిస్తున్న సీఐ లింగప్ప


పులివెందుల రూరల్: లాడ్జిలో తనిఖీ చేస్తున్న సీఐ చాంద్‌బాషా

జమ్మలమడుగు రూరల్: అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని జమ్మలమడుగు పట్టణ సీఐ ఎస్. లింగప్ప హెచ్చరించారు. ఆదివారం మండలపరిధిలోని పొన్నతోట గ్రామంలో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు బానిసగా మారి ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లలను పర్యవేక్షించాలన్నారు. కాలనీలో సమస్యలున్నా, అక్రమ దందాలు నిర్వహించినా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రామక్రిష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అపరిచిత వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలి

పులివెందుల రూరల్: అపరిచిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పులివెందుల సీఐ చాంద్‌బాషా సూచించారు. ఆదివారం సిబ్బందితో కలసి పులివెందులలోని లాడ్జీలను సీఐ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లాడ్జీల్లోని రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లాడ్జీలకు ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చినా.. అనుమానాస్పదంగా కనిపిస్తే సమాచారం ఇవ్వాలన్నారు. పోలీసులకు సహకరించాలని కోరారు. అనంతరం ఆయన పట్టణంలో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాలను ఎక్కడ పడితే అక్కడ పార్కింగ్ చేసి ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా చూడాలని పేర్కొన్నారు. వ్యాపారులు, వాహనదారులు అధికారుల సలహాలు పాటించి సహకరించాలని కోరారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా భాగవత పఠనం

లింగాల : లింగాల మండలం పార్నపల్లె శ్రీరామాలయంలో ఘనంగా భాగవత పఠనం నిర్వహించారు. భాగవత భక్త సమాజం అధ్యక్షుడు బద్వేల్ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన భాగవత పఠనం ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా భాగవత పఠనం గావించిన వక్తలకు ఘన సత్కారించారు. అనంతరం పార్నపల్లె గ్రామానికి చెందిన జొన్నలగడ్డ మల్లికార్జున నాయుడు ఆలయ ధర్మకర్త రమణకు భాగవత రామాయణ పుస్తకాలను వితరణగా అందజేశారు. కార్యక్రమంలో భాగవత అధ్యక్షులు నారాయణ, అనంతపురం అధ్యక్షులు సారెడ్డి, దేవరకోన అధ్యక్షులు వెన్నపూస నారాయణరెడ్డి, చింతల జూటూరు రమణారెడ్డి, నార్పల అధ్యక్షులు రామిరెడ్డి, రిటైర్డు అధ్యాపకులు నాగలింగారెడ్డి, వెన్నపూ సూర్యనారాయణ రెడ్డి, రాయలసీమ భాగవత భక్త సమాజం సమైఖ్య కన్వీనర్ యాగంటి బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


భాగవత పఠనం చేస్తున్న వక్తలు

ప్రతిభ చూపారు.. బహుమతులు పట్టారు


విద్యార్థినికి బ్యాగులు అందజేస్తున్న ఎంఈఓ రామానాయుడు తదితరులు

పులివెందుల టౌన్ : పదో తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులు బహుమతులు అందుకున్నారు. ఆదివారం స్థానిక ఫ్రాఫిట్ షూ కంపెనీ ఆధ్వర్యంలో మండలంలో పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు పొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ రామానాయుడు మాట్లాడుతూ పదో తరగతి చదువుతున్న విద్యార్థులు కష్టపడి చదివితేనే ఏదైనా సాధించవచ్చు అన్నారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే క్రమశిక్షణతో బాగా చదివి తల్లిదండ్రులకు, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు బ్యాగులు, షూలు అందజేశారు. కార్యక్రమంలో లింగాల ఎంఈఓ శ్రీనివాసులురెడ్డి, ఉపాధ్యాయులు వెంకటాద్రి నాగిరెడ్డి, రామకృష్ణ, ట్రాఫిక్ మేనేజర్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

చల్లంగా చూడమ్మ.. అంకాలమ్మ తల్లి



ప్రత్యేక అలంకారంలో అంకాలమ్మ

పులివెందుల టౌన్ : చల్లంగా చూడమ్మ.. అంకాలమ్మ తల్లి అంటూ భక్తులు వేడుకున్నారు. పులివెందుల పట్టణంలో వెలసిన అంకాలమ్మ తల్లి ఆలయానికి ఆదివారం భక్తులు బోనాలు, కాయ కర్పూరాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ భక్తులకు అర్చనలు నిర్వహించి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. భక్తులు అమ్మవారికి చీరలు, గాజులు, నిమ్మకాయల దండలు సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. ఆలయ చైర్మన్ నాగేంద్ర ప్రసాద్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

అంకాలమ్మకు ప్రత్యేక పూజలు

చక్రాయపేట: మండలంలోని కుప్పంగా గ్రామంలో అంకాలమ్మ తల్లి మండల పూజా కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి ఎస్వీ సతీష్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. అంకాలమ్మ దేవత నూతన ఆలయం నిర్మాణం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ శ్రేణుల ఆహ్వానం మేరకు ఆయన కుప్పం వెళ్లి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం పలువురు కార్యకర్తల ఇళ్లకు వెళ్లి వారిని ఆప్యాయంగా పలకరించారు. మండల కన్వీనర్ బెల్లం ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎంపీపీ మాధవీ బాలకృష్ణ, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి ఈశ్వర రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు రాంబాబు, మండల ఉపాధ్యక్షులు గఫూర్, సర్పంచ్ గంగయ్య, పార్టీనేతలు శంకర్‌రెడ్డి, జనార్ధనరెడ్డి దేవ, వెంకటరామిరెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

దర్జాగా కబ్జా..!


వరి నాటేందుకు సిద్ధం చేసుకున్న ప్రభుత్వ భూమి


సూచిక బోర్డును ఏర్పాటు చేసిన రెవెన్యూ అధికారులు

జమ్మలమడుగు: ప్రభుత్వ భూములు ఆక్రమించినా ఎవరూ అడిగేవారు ఉండరన్న ధీమాతో కబ్జాదారులు పెట్రేగిపోతున్నారు. అధికార, అంగ బలమే ఆసరాగా భూములు ఆక్రమించి దర్జాగా పంటలు సాగుచేసుకుంటున్నారు. ప్రభుత్వ భూములపై ఎవరికీ హక్కులు ఉండవు. అయినా కొందరు అక్రమార్కులు వాటిని చదును చేసుకుని పంటలు పండించుకుంటున్నారు. ఎర్రగుంట్ల మండలంలో చిన్న దండ్లూరు పంచాయతీ పరిధిలో కే. గోపులాపురం, మేకలబాలాయపల్లె గ్రామాల మధ్యలో ఉన్న 849 సర్వే నంబర్‌లో కొండలను అక్రమంచి వ్యవసాయ భూములుగా మార్చేసుకుంటున్నారు. మైలవరం దక్షిణ కాలువ సమీపంలో ప్రధాన రోడ్డుకు అనుకొని ఈ భూమి ఉంది. గత ప్రభుత్వంలో ఆ భూములను ప్రభుత్వ భూములుగా గుర్తించి ఎవరు అక్రమించినా కఠిన చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అధికారులు హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. అయితే కూటమి నాయకులు అధికార బలంతో ఈ భూములను కబ్జాలకు పాల్పడుతున్నారంటూ ఆరోపణలు వస్తున్నాయి. రెవెన్యూ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఆక్రమణల పర్వం కొనసాగుతుందన్న విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

తల్లికి వందనం పేరుతో తల్లులకు వంచన

వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ కార్యదర్శి లక్ష్మమయ్య



జమ్మలమడుగు: తొలి ఏడాది పూర్తిగా ఎగ్గొట్టి, రెండో ఏడాది అమలు చేసిన తల్లికి వందనం పథకంలో కూటమి ప్రభుత్వం తల్లులను మోసం చేసిందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర బీసీసెల్ కార్యదర్శి లక్ష్మమయ్య విమర్శించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ అడ్డగోలు నిబంధనలతో లబ్ధిదారులను గణనీయంగా తగ్గించారని తెలిపారు. రాష్ట్రంలో తల్లికి వందనం పథకం కింద కూటమి ప్రభుత్వం ప్రతి విద్యార్థికి ఎన్నికల ప్రచారంలో రూ. 15వేల రూపాయలు ఇస్తామని ప్రకటించి.. ఇప్పుడు రూ. 13 వేల మాత్రమే ఇచ్చారని పేర్కొన్నారు. రాష్ట్రంలో యూడైస్ ప్రకారం 87.42 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని వీరందరికీ ప్రభుత్వం తల్లికి వందనం కింద రూ. 8,745 కోట్ల రూపాయలు ఇస్తామని ప్రకటించిందని, వాస్తవానికి 87 లక్షల మందికి రూ.13,112 కోట్లు కావాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం 53 లక్షల మందికి మాత్రమే డబ్బులు సరిపోతాయని మిగిలిన 30 లక్షల మందికి ఏగనామం పెట్టిందని విమర్శించారు. గతంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అమ్మ ఒడి పథకం ద్వారా అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూ. 15వేల రూపాయలు కేటాయించి.. అందులో రూ. 1,000 స్కూల్ నిర్వహణకు కట్‌చేస్తే అప్పటి ప్రతిపక్ష నాయకులు నానా యాగీ చేశారని. ఇప్పుడు రెండు వేల రూపాయలు ఎందుకు ఇవ్వలేదని ఆయన ప్రశ్నించారు.

మాదిగ ఉద్యోగులు ఐక్యంగా ఉండాలి


మాట్లాడుతున్న ఎంఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బిక్షాలు

పులివెందుల టౌన్ : మాదిగ ఉద్యోగులంతా కలిసి మెలిసి ఐక్యంగా ఉండాలని మాదిగ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు బిక్షాలు మాదిగమాదిగ పిలుపునిచ్చారు. స్థానిక ఎస్ఎస్ఎస్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం మాదిగ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో మాదిగ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మాదిగ జాతి అభివృద్ధి చెందాలంటే మాదిగ ఉద్యోగులంతా ఏకతాటిపై నిలిచి జాతి ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేయాలన్నారు. తిరుపతి జిల్లా జడ్జి టి. రామచంద్రుడు మాట్లాడుతూ డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ ఎంతో కృషిచేసి అందించిన రిజర్వేషన్ ఫలాలు అందుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పులివెందుల నియోజకవర్గ ఎంఈఎఫ్ అధ్యక్షుడు ఓ. రవీంద్ర మాట్లాడుతూ సంఘం చేస్తున్న వివిధ రూపాల్లో జాతికి చేస్తున్న సేవలను కొనియాడారు. సంఘం బలోపేతానికి కృషి చేస్తున్న ప్రతి ఉద్యోగికి కృతజ్ఞతలు తెలియజేశారు. గౌరవాధ్యక్షులు రామకృష్ణ, శ్రీనివాస పిళ్లై, కత్తి శ్రీనివాసులు, అడవి రాముడు, హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి చిరంజీవి, ట్రెజరర్ రాంప్రసాద్, కడప జిల్లా ఎంఈఎఫ్ అధ్యక్షుడు పిచికే బాబు, ప్రధాన కార్యదర్శి చల్లగాల్ల రమణ, జిల్లా గౌరవ అధ్యక్షుడు భాస్కర్ రావు, కార్యదర్శి రామసుబ్బయ్య, మాదిగ ఉద్యోగులు పాల్గొన్నారు.

వైభవంగా సంకటహర చతుర్థి పూజలు


పూజలందుకుంటున్న వినాయకుడు

వేంపల్లె : స్థానిక మెయిన్ బజార్‌లోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో సంకటహర చతుర్థి పూజలు ఆదివారం వైభవంగా నిర్వహించినట్లు ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగ్యేశ్వరమ్మ తెలిపారు. ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ నేతృత్వంలో వినాయకుడికి వేద మంత్రాలతో పంచామృతాభిషేకం, గణపతి పూజ, అర్చన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఆర్యవైశ్య మహిళలు అష్టోత్తరాలు, సంకటహర చతుర్థి వ్రత కథ పటించారు. 21 నెలలు సంకటహర చతుర్థి పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రోఖర్, ఆలయ నిర్వాహకులు మిట్టా మోహన్ రావు, మహిళామండలి కార్యవర్గ సభ్యులు ,ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

వైఎస్‌ఆర్‌సీపీలో నియామకాలు



కడప కార్పొరేషన్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్ జిల్లా అనుబంధ విభాగ కమిటీలను నియమించినట్లు ఆ పార్టీ కేంద్ర కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. వివరాలిలా ఉన్నాయి.

జిల్లా రైతు విభాగ కమిటీ

ఉపాధ్యక్షులుగా పి.ఓబుల్‌రెడ్డి (మైదుకూరు), ఆర్ ఎల్‌వీ ప్రసాద్‌రెడ్డి (పులివెందుల), ప్రధాన కార్యదర్శులుగా పి.మహేశ్వర్‌రెడ్డి (ప్రొద్దుటూరు), ఇ.నాగసుబ్బారెడ్డి (బద్వేలు), డి.పద్మనాభరెడ్డి (మైదుకూరు), ఎం.సుధీర్‌కుమార్ (జమ్మలమడుగు), వై.శివారెడ్డి (కమలాపురం), కార్యదర్శులుగా చిన్న నారాయణరెడ్డి (కమలాపురం), డి.భాస్కర్‌రెడ్డి (ప్రొద్దుటూరు), కె.రమణారెడ్డి (బద్వేలు), ఎం.మహేశ్వర్‌రెడ్డి (మైదుకూరు), ఎస్.పద్మనాభరెడ్డి, యు.రఘురామిరెడ్డి(జమ్మలమడుగు), మస్తాన్‌రెడ్డి (పులివెందుల), ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా చంద్ర ఓబుల్‌రెడ్డి (కమలాపురం), ఎం.పాలకొండారెడ్డి, కె.చంద్రయ్య (ప్రొద్దుటూరు), డి.రాజశేఖర్‌రెడ్డి, వి.కృష్ణారెడ్డి (బద్వేలు), పి.లక్ష్మిరెడ్డి (మైదుకూరు), ఎల్‌ఎస్ కృష్ణారెడ్డి, జి.ద్వారకనాథరెడ్డి (పులివెందుల), పి.శ్రీకాంత్‌రెడ్డి, పి.సుధాకర్‌రెడ్డి (జమ్మలమడుగు)లు నియమితులయ్యారు.

జిల్లా ఎస్సీ విభాగ కమిటీ

ఉపాధ్యక్షులుగా యు.సంజీవరాయుడు (కడప), వై.నందకుమార్ (మైదుకూరు), ప్రధాన కార్యదర్శులుగా పి.శ్రీనివాసులు(కమలాపురం), పి.చిట్టిబాబు (జమ్మలమడుగు), టి.చిన్న సంజన్న (ప్రొద్దుటూరు), ఏసోబు (పులివెందుల), బి.నాగరాజు(కడప), కార్యదర్శులుగా ఎస్.రామయ్య (కడప), బి.చిన్ని (కమలాపురం), ఎం.గంగయ్య (బద్వేలు), జె.శంతురాజు (మైదుకూరు), ఎం.సుధాకర్ (ప్రొద్దుటూరు), సి.ప్రసాద్ (జమ్మలమడుగు), పి.వెంకటయ్య (పులివెందుల), ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా జె.రమణ, ఎం.ఓబులేశు, దేవరాజు (కడప), తిరుపాల్, ఎం.జయరాములు (బద్వేలు), జె.నగేష్, టి.రాజశేఖర్ (కమలాపురం), జె.ఆనందరావు (మైదుకూరు), ఎస్.నవీన్, డి.సంతోష్‌కుమార్ (ప్రొద్దుటూరు), కె.భరత్ (జమ్మలమడుగు), యు.రమేష్, డి.వెంకటేశ్వర్లు (పులివెందుల)లు నియమితులయ్యారు.

జిల్లా సోషల్ మీడియా విభాగ కమిటీ

ఉపాధ్యక్షులుగా ఎస్‌కే ముదస్సర్, బి.చిన్న ఓబయ్య (కడప), ప్రధాన కార్యదర్శులుగా ఎస్.రుద్ర (బద్వేలు), డి.సురేంద్రారెడ్డి (ప్రొద్దుటూరు), జి.జీవన్ (కడప), ఎస్.కిశోర్‌రెడ్డి (మైదుకూరు) కృష్ణగోపాల్‌రెడ్డి (కడప), కార్యదర్శులుగా ఎం.పవన్ కుమార్ (పులివెందుల), ఎస్.విజయచంద్ర మౌళి (బద్వేలు), ఎస్‌కే అక్రమ్ (జమ్మలమడుగు), ఎల్.రాజు (ప్రొద్దుటూరు), హెచ్.హుసన్‌బాషా, ఓ.సిద్దయ్య (జమ్మలమడుగు), కె.సుదర్శన్ (పులివెందుల), ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా కె.సిద్దయ్య , బిలాల్ ముల్లా (పులివెందుల), ఎస్.ఉపేంద్రారెడ్డి, కె.బద్రినాథ్, బి.గురుమహేంద్ర (బద్వేలు), డి.గురుప్రసాద్, డి.మేతనల్లి, ఎం.రాముడు (జమ్మలమడుగు), ఎం.సురేష్, ఎం.అనిల్‌కుమార్‌రాజు (ప్రొద్దుటూరు), సొహైల్, ఎం.భాస్కర్, ఎం.వెంకటేశ్ (కడప), వెంకట్‌కుమార్, రవికుమార్ (మైదుకూరు) నియమితులయ్యారు.

జిల్లా ఎస్టీ విభాగ కమిటీ

ఉపాధ్యక్షులుగా దాసరి వెంకటేశ్ (కమలాపురం). కె.వెంకట శ్రావణ్‌కుమార్ (కడప), ప్రధాన కార్యదర్శులుగా ఇ.సుధాకర్ (ప్రొద్దుటూరు), చందు (మైదుకూరు), సి.చంద్రశేఖర్ (కడప), ఎం.కృష్ణానాయక్ (జమ్మలమడుగు), బి.తిరుపాల్‌నాయక్ (బద్వేలు), కార్యదర్శులుగా బి.మల్లికార్జున (కమలాపురం), ఎం.మురళీనాయక్ (ప్రొద్దుటూరు), శ్రీనివాసులు (మైదుకూరు), వి.రాజేష్ (కడప), ఎం.లక్ష్మయ్య (బద్వేలు), ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఎం.కృష్ణానాయక్ (జమ్మలమడుగు), కేవీఎస్ చలపతి (పులివెందుల), జగన్నాథం సురేష్, వి.శ్రీనివాసులు (కమలాపురం), వై.సుధాకర్, అంజినాయక్ (ప్రొద్దుటూరు), ఎస్.శ్రీను (మైదుకూరు), ఎం.కేశవనాయక్, ఆర్.శివశంకర్, సతీష్ నాయక్ (జమ్మలమడుగు), వి.రవితేజ, ఎం.సుమిత్రనాయక్, వెంకట సుబ్బయ్య (కడప), ఎం.రామ్మోహన్, జగన్నాథం అంజయ్య (బద్వేలు), ఎం.సుధాకర్‌నాయక్, బి.శ్రీను నాయక్ (పులివెందుల) నియమితులయ్యారు.

జిల్లా వాణిజ్య విభాగ కమిటీ

ఉపాధ్యక్షులుగా ఎస్.మహమ్మద్ రఫీ (ప్రొద్దుటూరు), హిదాయతుల్లా (కడప), ప్రధాన కార్యదర్శులుగా బి.సుధాకర్ (కమలాపురం), జి.వెంకట సుబ్బయ్య (బద్వేలు),పి.శ్రీనాథ్‌రెడ్డి, పి.గిరిధర్‌రెడ్డి (జమ్మలమడుగు), ఇ.వీరారెడ్డి (పులివెందుల), కార్యదర్శులుగా కె.సుబ్బారెడ్డి, ఎ.చిన్ననాగిరెడ్డి (మైదుకూరు), ఆర్ఎస్ రమేష్ (పులివెందుల), ఈశ్వరయ్య (కమలాపురం), షేక్ హనీఫ్ (ప్రొద్దుటూరు) డి.ఓబయ్య (బద్వేలు), హఫీజుల్లాఖాన్ (కడప), ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా లక్ష్మిరెడ్డి, గణేష్ (కమలాపురం), డి.శేఖర్‌రెడ్డి, షేక్ జమాల్‌వలీ (ప్రొద్దుటూరు), కె.రాంప్రసాద్, ఇస్మాయిల్, గోరు (కడప), బి.సుమన్‌కుమార్ (జమ్మలమడుగు), ముల్లా జిలానీ, జి.సంపత (పులివెందుల) నియమితులయ్యారు.

జిల్లా వలంటీర్ల విభాగ కమిటీ

ఉపాధ్యక్షులుగా షేక్ ఆసీఫ్ (ప్రొద్దుటూరు), రిజ్వాన్ (కడప), ప్రధాన కార్యదర్శులుగా మధుసూదన్‌రెడ్డి (పులివెందుల), ఫయాజ్ అహ్మద్ (కడప), బి.రెడ్డెన్న (కమలాపురం), షేక్ షామీర్‌బాషా (జమ్మలమడుగు), కార్యదర్శులుగా ఎ.వెంకటేశ్వరరెడ్డి (బద్వేలు), శ్రీనివాసులురెడ్డి (పులివెందుల), యు.రాజేష్ (కడప), ప్రసాద్‌రెడ్డి (కమలాపురం), ఎస్.ప్రసాద్‌రెడ్డి (జమ్మలమడుగు), ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఎస్.రమేష్‌రెడ్డి, ఎ.శివారెడ్డి (బద్వేలు), ఇ.పవన్‌కుమార్, ఎస్.విష్ణువర్ధన్ (పొద్దుటూరు), ఆర్.విద్యాసాగర్‌రెడ్డి, ఎస్.షామీర్‌బాష (పులివెందుల), షేక్ అబ్దుల్ ఖాదర్, హబీబుల్లా, దేవ్‌కుమార్ (కడప), శ్రీను, సుధాకర్‌రెడ్డి(కమలాపురం), పి.మదన్‌మోహన్ (జమ్మలమడుగు)నియమితులయ్యారు.

జిల్లా చేనేత విభాగ కమిటీ

ఉపాధ్యక్షులుగా కె.నాగమల్లేష్ (కమలాపురం), ప్రధాన కార్యదర్శులుగా డి.ఈశ్వరయ్య (పులివెందుల), ఎ.నాగరాజు (కడప), సి.శ్రీనివాసులు (జమ్మలమడుగు), చెన్నరాయుడు (బద్వేలు), పి.జితేంద్ర (మైదుకూరు), కార్యదర్శులుగా కె.రామసుబ్బయ్య (ప్రొద్దుటూరు), ఎస్.శ్రీనివాసులు (కడప) కె.నారాయణస్వామి (పులివెందుల), వై.గోపాలకృష్ణ (జమ్మలమడుగు), యు.రవిచంద్ర (కమలాపురం), జి.నారాయణ (మైదుకూరు), ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా వి.శ్రీను, పి.రామచంద్ర, ఎం.నాగభూషణం (ప్రొద్దుటూరు), కె.శ్రీనివాసులు, డి.శ్రీరాములు (పులివెందుల), పి.సుబ్బరాయుడు (జమ్మలమడుగు), ఎం.రామాంజనేయులు, కె.శివప్రసాద్ (కమలాపురం), జె.వెంకట రమణ, ఎ.రంగయ్య (బద్వేలు), బి.శ్రీను (మైదుకూరు)లు నియమితులయ్యారు.

జిల్లా యువజన విభాగ కమిటీ

ఉపాధ్యక్షులుగా ఎం.సందీప్ (ప్రొద్దుటూరు), పి.రహమతుల్లా ఖాన్(పులివెందుల), ప్రధాన కార్యదర్శులుగా ఎం.వీరప్రసాద్‌రెడ్డి (మైదుకూరు) ఎం.సొహైల్‌ఖాన్ (కడప), నాగసుబ్బారెడ్డి (కమలాపురం),కె.ప్రసాద్ (బద్వేలు), వి.రాఘవేంద్రారెడ్డి (జమ్మలమడుగు), కార్యదర్శులుగా సాయి శేఖర్‌రెడ్డి (కమలాపురం), టి.వెంకటరెడ్డి (మైదుకూరు), సి.వెంకట్ (ప్రొద్దుటూరు), షేక్ మౌలాలి (కడప), ఎల్.రామాంజనేయులురెడ్డి (పులివెందుల), షేక్ జాఫర్ (బద్వేలు), జి.శివకుమార్‌రెడ్డి (జమ్మలమడుగు), ఎగ్జిక్యూటివ్‌మెంబర్లుగా చల్లా సునీల్‌కుమార్, ఎస్.లక్ష్మిరెడ్డి (పులివెందుల), ఎ.మురళీకృష్ణ, డి.చంద్రకాంత్, ఎస్.పీరుల్లా, ఎన్.శివశంకర్, ఎస్.శ్రీనివాసులు (కడప),ఎస్.మహమ్మద్ అర్షద్, బి.జగదీష్‌రెడ్డి (బద్వేలు), ఎస్.మహమ్మద్ సలీం, ఎస్.మహేశ్వర్‌రెడ్డి (కమలాపురం), ఫణి,యల్లారెడ్డి (మైదుకూరు), టి.బాలాజీ నివాస్, పి.సుమన్‌కుమార్‌రెడ్డి (ప్రొద్దుటూరు), ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డి, జి.గోవర్ధన్‌రెడ్డి, మహమ్మద్ హనీఫ్(జమ్మలమడుగు) నియమితులయ్యారు.

వైఎస్సార్ టీయూసీ కమిటీ

జిల్లా ఉపాధ్యక్షులుగా కేవం నూరుల్లా షరీఫ్ (కడప), పి.వలీవర్ (మైదుకూరు), ప్రధాన కార్యదర్శులుగా ఎస్.ఇబ్రహీం మేహా (కడప), డి.వెంకట సుబ్బయ్య(బద్వేలు), డి.రమణారెడ్డి (జమ్మలమడుగు), పి.ఉమామహేష్ (ప్రొద్దుటూరు), జి.చిట్టిబాబు (కమలాపురం), సి.బాలాజీ (పులివెందుల), కార్యదర్శులుగా ఎస్.అనితకుమారి (కడప), బి.చలపతి (పులివెందుల), జి.రాజారత్నం (కడప), అక్బర్‌బాషా (ప్రొద్దుటూరు), వై.జగన్‌మోహన్‌చారి (బద్వేలు), జి.లింగారెడ్డి (కమలాపురం), డి.వెంకటరావు (కడప), ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా బాలాజీ, సిద్దయ్య (ప్రొద్దుటూరు), ఎస్.మహమ్మద్ ఉమర్, జి.అన్నయ్య, ఎస్‌కే నాగూర్ షరీఫ్ (బద్వేలు), టి.సోమశేఖర్‌రెడ్డి, సయ్యద్ యూసుఫ్‌బాషా, టి.శ్రీధర్ (కడప), ఎం.నాగేశ్వర రావు, వి.వెంకటేష్, జి.మల్లికార్జున, కె.నాగభూషణం, బి.రామాంజనేయులు (పులివెందుల), పి.వెంకట సుబ్బారెడ్డి, కె.ఇమాంబాషా(మైదుకూరు) నియమితులయ్యారు.